

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

28 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### ఎంజీయూలో "అకాడమిక్ రైటింగ్స్" పై

# మూడు రోజుల శిక్షణ



**నల్లగొండ నవభూమి** : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్‌లో నిర్వహించే "అకాడమిక్ రైటింగ్" మూడు రోజుల రెసిడెన్షియల్ శిక్షణను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. కార్యక్రమం కరపత్రాలను, బ్రోచర్లను వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవితో కలిసి గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో ఉపయోగపడే శిక్షణను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలకు ధీటుగా మహాత్మాగాంధీ యూనివర్సిటీని విద్యతో పాటు కో కరిక్యులంలో అభివృద్ధి చేయడం లక్ష్యంగా అందరి సహకారంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఆ దిశగా యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు సైతం నైపుణ్యాలు పెంచుకుని ఉత్తమ బోధన సాగిస్తూ పరిశోధన అంశాల్లో శిక్షణ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు .దేశవ్యాప్తంగా 30 మందికి అవకాశం ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంతీయ కేంద్రం హైదరాబాద్ సహకారంతో ఏప్రిల్ 18 నుంచి 20 వరకు మహాత్మాగాంధీ యూనివర్సిటీలో రెసిడెన్షియల్ విధానంలో అకాడమిక్ రైటింగ్ పై శిక్షణ నిర్వహిస్తున్నట్లు శిక్షణ కన్వీనర్ ప్రొఫెసర్ ఆకుల రవి తెలిపారు. దీనికి దేశవ్యాప్తంగా 30 మందికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. సోషల్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ స్కాలర్స్ (పరిశోధన విద్యార్థులు), యువ అధ్యాపకులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీలతో పాటు పలు యూనివర్సిటీల సీనియర్ ప్రొఫెసర్లు హాజరై పలు అంశాల్లో శిక్షణ అందిస్తారని తెలిపారు.శిక్షణ అందించే అంశాలు శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకుని హాజరయ్యే వారికి పరిశోధనల నిర్వహణ, పరిశోధన పత్రాల ప్రచురణ, పరిశోధన గ్రంథాల రూపకల్పన, సమాచార సేకరణ, విశ్లేషణ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, డాటా అనాలసిస్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో శిక్షణ కో కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీదేవి, వాణిజ్యశాస్త్రం విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలకంఠం శేఖర్, పీడీఎఫ్ పరిశోధన విద్యార్థి, నల్లగొండ ఉమెన్స్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కోసనోజు రవిచంద్ర పాల్గొన్నారు.

### ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక

# సారథిలో ఉద్యోగాలివ్వాలి



**మునుగోడు నవభూమి** : తెలంగాణ ఉద్యమ కళాకారులకు రాష్ట్ర సాంస్కృతిక సారథిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు అన్నారు. సంఘం పిలుపు మేరకు గురువారం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వనం లింగయ్య ఆధ్వర్యంలోమునుగోడు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు కాళ్లకు గజ్జలు కట్టి, భుజాన గొంగడి వేసుకుని, కడుపులు మాడ్చుకుని, ఇల్లు వాకిలి వదిలి, రాత్రనకా పగలనకా తమ ఆటపాటలతో తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఉద్యమించినట్లు తెలిపారు.వనం లింగయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడుతూ.. కళాకారులకు తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కళాకారుల సమస్యలపై శాసనసభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి నల్లగొండ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల తరఫున కళాభివందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీం ప్రసాద్, మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రడం నర్సింగరావు, నియోజకవర్గ నాయకులు శివరాత్రి రాములు, గంట నగేశ్, మేడి సైదులు, గోస్కొండ మారయ్య పాల్గొన్నారు.

### అంగన్వాడీలను ప్రభుత్వ

# ఉద్యోగులుగా గుర్తించాలి






### పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి

# డబుల్ రోడ్లుగా మార్చాలి



# జంకుతండలో కోతుల బెడద

## ఇండ్లలో జోరబడి దాడులు

## గాయాలకు గురవుతున్న జనం





**మిర్యాలగూడ నవభూమి మార్చి 27:-** మిర్యాలగూడ మండలంలోని జంకుతండలో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయని తండా వాసులు ఆందోళన చెందుతున్నారు. కోతులు ఇండ్లలో ప్రవేశించి మహిళలు, చిన్నారి పిల్లలపై దాడులు చేసి గాయ పరుస్తున్నాయి.వేలాది కోతులు ఇండ్లలో ప్రవేశించి వస్తువులను అపహారించుకుంటున్నాయన్నారు. వున్న వస్తువులను దోచుక తింటున్నాయన్నారు. కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు వాపోతున్నారు. గత రెండేండ్ల నుండి కోతుల బెడద వున్న ప్రజలు అవస్థలు పడుతున్న విషయం తెలిసినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అడవులలో వదలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలి




**కోదాడ మార్చి27(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలి అని మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పద్మావతి రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ జరుగుతున్న సందర్భంగా నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన మహిళ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి అని తాజా మాజీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు,కోటిరెడ్డి, రాజు, కట్టబోయిన శ్రీను,స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నెం పాపిరెడ్డి

**కోదాడ మార్చి27(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నెం పాపిరెడ్డి ఎన్నికైనట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా నిజామాబాదులో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు హేమంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మహాసభలు జరిగినవి ఈ కార్యక్రమంలో రైతులు కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది అని తెలిపారు. తదానంతరం తెలంగాణ రైతు సంఘం , కౌలు రైతు సంఘం కమిటీలు వేయడం జరిగినది అని మండలం రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన పాపిరెడ్డి నీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు.



## పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి

# డబుల్ రోడ్లుగా మార్చాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 27** పోచంపల్లి పట్టణం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి రేవనపల్లి వయా పెద్ద రావులపల్లి రోడ్లను డబుల్ రోడ్లుగా వెంటనే మార్చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామం నుండి సిపిఎం మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మండల పట్టణ కేంద్రాల్లో పేరుకుపోయిన రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు పెద్ద రావులపల్లి నుండి పోచంపల్లి పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కేంద్రం వరకు పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావుకి వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండల, పట్టణ ప్రజలను నిరంతరం ఎన్నో పని అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. ఉన్న సింగిల్ రోడ్లో పూర్తిస్థాయిలో గుంతల మయం ఏర్పడడంతో ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఉందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్న రోడ్లను మరమ్మతులు చేపట్టడంతో పాటు వెంటనే దీన్ని డబుల్ రోడ్డు గా మారుస్తే సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేరకు ప్రయాణ భారం తగ్గి అందరికీ సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు. వెంటనే నిధులు కేటాయించి రోడ్లను ఏర్పాటు చేసే విధంగా పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ , పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, కల్యూరి బిక్షపతి, పత్తి బిక్షపతి, బోయినపల్లి పుష్పలత, బేతి కమలమ్మ, కోట అశోక్, సామ జంగారెడ్డి, నాయకులు కంజర్ల అశోక్, వారాల మల్లారెడ్డి, కోట రమేష్, ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, మరి సోమయ్య, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని బిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పెద్ద చెరువును పరిరక్షించాలి

**బీబీనగర్, నవభూమి** : ఎన్నికల ముందు బీబీనగర్ చెరువుని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని, చెరువులో కలుస్తున్నటువంటి డ్రైనేజీ మురుగు కాల్వను దారి మళ్లించే కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం కావస్తున్నా, ఇచ్చిన హామీల అమలులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోలి సంతోశ్‌రెడ్డి అధ్యక్షతన చెరువులో కలుస్తున్న మురుగు కాల్వను పరిశీలించి పాదయాత్రగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. చుట్టూ ఇరవై గ్రామాలకు భూగర్భ జలాలు అందిస్తూ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీబీనగర్ పెద్ద చెరువును కాలుష్యం భారి నుండి కాపాడడంలో ఎమ్మెల్యే బాధ్యతారహితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి వలిగొండ మండల అభివృద్ధి పట్ల కనబరుస్తున్న శ్రద్ధ బీబీనగర్ ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు.మరో ఉప్పల్ చెరువులా మారనున్న బీబీనగర్ చెరువు బీబీనగర్ గ్రామ మురుగునీటి కాల్వలను చెరువులో కలవకుండా డైవర్షన్ చేయడానికి నిధులు కేటాయించాలని, చెరువును కాలుష్యం నుండి కాపాడాలని వివిధ స్థాయి అధికారులకు, ఎమ్మెల్యేకు అనేకసార్లు పిటిషన్లు ఇచ్చినప్పటికీ చలనం లేకపోవడం శోచనీయమన్నారు. బీబీనగర్ చెరువు కాలుష్యంతో చేపలు చనిపోవడం వల్ల వందలాది మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కి, వాల్టా చట్టం-2002 గాలికి వదిలేసి బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నట్లు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానికంగా ఒక్క అభివృద్ధి పని జరగలేదని విమర్శించారు. బీబీనగర్, రంగాపురం, ఎయిమ్స్?? జైనపల్లి గ్రామాల నుండి మురుగునీరు బీబీనగర్ చెరువులో కలుస్తున్నందున బీబీనగర్ మరో ఉప్పల్ చెరువులా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.భూ కబ్జాకోరుల పన్నాగాలను అడ్డుకుంటాం బీబీనగర్ చెరువు లేకుండా చేయాలనే కొందరు స్వార్థ భూ కబ్జాకోరుల పన్నాగాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. బీబీనగర్ చెరువు కాలుష్యాన్ని అరికట్టడానికి వెంటనే తగిన నిధులు కేటాయించి డైవర్షన్ కాల్వలను నిర్మించాలని, హామీ ఇచ్చిన విధంగా చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు తేవాలన్నారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తదుపరి బీబీనగర్ పర్యటనను బీఆర్ఎస్ కచ్చితంగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చెంగల వెంకట కిషన్‌రావు, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ, ఎర్రోళ్ల కృష్ణ, దేవరకొండ శ్రీనివాస్, కట్ట నరేశ్, చింతపట్ల నరహరి, వంగరి పరాంకుశం, కుశంగల మురళి, బోయిన కృష్ణ, పంజాల ఈశ్వర్ గౌడ్, పొట్ట శ్రీనివాస్, పేరబోయిన నరేశ్, మర్రి శ్రీకాంత్, ముత్తోజు అశోక్ చారి, సోం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

